


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 24 | మే | 2025 | పేజీలు: 3


## కారు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 23. మాచారెడ్డి మండల కేంద్రం గజ్యా నాయక్ తండ చౌరస్తాలోని శుక్రవారం ఉదయం 6:30 గంటల సమయంలో కారు సిరిసిల్ల వైపు వెళుతున్న క్రమంలో చౌరస్తాలో పార్కింగ్ చేసి ఉన్న నాలుగు బైకులను ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారిని పోలీసులు వెంటనే అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. సమాచారం ప్రకారం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్లనే యాక్సిడెంట్ కు గురయ్యాని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# చెరువు కాదు.. పాఠశాలే!



**నాగిరెడ్డిపేట్,మే23(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వర్షం వస్తే ఆవరణం మొత్తం వర్షపు నీటితో నిండిపోయి ఉంటుంది.కాగా గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఆవరణ మొత్తం వర్షం నీటితో దర్శనం ఇచ్చింది.ఈ పాఠశాల ఆవరణంలో వరద నీరు చేరి ఒక జలాశయం లాగా తలపిస్తుంది.దింతో శుక్రవారం ఉదయం గ్రామంలో చిన్న పిల్లలు అదే నీటిలో ఈత కొట్టారు. మండలంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765-డి విస్తరణ పనులలో భాగంగా మండలంలోని పోచారం గ్రామంలో చేపట్టిన డ్రైనేజి నిర్మాణం అసంపూర్తిగా వదిలివేయడంతో,దాంతో పాటు ఆ డ్రైనేజి నుంచి ఒక గుంతను ఏర్పాటు చేసి పాఠశాల వైపు ఆ డ్రైనేజిని వదిలివేయడంతో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల



వర్షానికి డ్రైనేజీ లో నీరు నిండిపోయి పాఠశాలోకి వెళుతున్నాయని గ్రామస్థులు తెలిపారు.ఆ డ్రైనేజి నిర్మాణన్ని అసంపూర్తిగా వదిలివేయడం వలన వరద నీరుతో పాటు డ్రైనేజిలోని నీరు కూడా పాఠశాల ఆవరణంలోకి ప్రవహిస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసేటప్పుడు 200మీటర్ల సీసీ డ్రైనేజీ ను ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఆ నిర్మాణం చేపట్టలేదని,విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో ఎలాంటి ఇబ్బందులు లేవని మరికొన్ని రోజుల్లోగా పాఠశాలలు పున ప్రారంభం అవుతాయని,వానాకాలం సమీపిస్తుండంతో విద్యార్థుల బడికి వచ్చే పరిస్థితి లేదని, పాఠశాల ప్రారంభం అయ్యేవరకు ఈ వరద నీరు పాఠశాలకు చేరకుండా అధికారులు రహదారి కాంట్రాక్టర్ తో చర్చించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నీరు మొత్తం పాఠశాల ఆవరణంలోకి చేరి ప్రహరి గోడ కుప్ప కూలిన విషయం తెలిసిందే,మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పాఠశాల ఆవరణలో పూర్తిగా నీరునిండి చెరువుల మారడంతో గ్రామంలోని ఓ కల్యాణ వేదికను సైతం మార్చారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిస్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో సప్లమెంటరీ పరీక్ష తప్పిన విద్యార్థి

**నిజాంసాగర్ మే23 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన చింతల శంకర్ నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ గ్రూపులో చదువుతున్నారు. గత సంవత్సరం సీఈసీ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ అయ్యాడు. ఈ సంవత్సరం విద్వితీయ సంవత్సరంలో ఎకనామిక్స్ సబ్జెక్టు లో ఫెయిల్ కాగా మిగిలిన అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణత సాధించాడు. అయితే సప్లమెంటరీ పరీక్షల కోసం గత నెల 30వ తేదీ పరీక్ష ఫీజు ఆఖరి రోజు కావడంతో చింతల శంకర్ తండ్రి సాయిలు అదే రోజు గురుకుల పాఠశాలలో మీ ఉపాధ్యాయుడికి ఫోన్పే ద్వారా డబ్బులు చెల్లించారు. అయితే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు కంప్యూటర్ ఆపరేటర్ కు ఫీజు డబ్బులు చెల్లించాలని వారి వద్ద నుంచి అతనికి ´బ్బులను ట్రాన్స్ఫర్ చేశారు. అయితే ఎలాగూ సప్లమెంటరీ ఫీజు డబ్బులు చెల్లించామని ధీమాలో వీళ్లు ఉండగా హాల్ టికెట్ కోసం ఫోన్ చేయడంతో ఈనెల 20వ తేదీన హాల్ టికెట్ గురుకుల పాఠశాలకు వచ్చి తీసుకెళ్లాలని సూచించారు. తీరా హాల్ టికెట్ కోసం విద్యార్థి శంకర్ తో పాటు తండ్రి సాయిలు గురుకుల పాఠశాలకు రావుగా ఎక్కడో చిన్న పొరపాటు



జరిగిందని మీ విద్యార్థి హాల్ టికెట్ రాలేదని ఫీజు డబ్బులు చెల్లించలేదని సమాధానం చెప్పారు దీంతో వాళ్లు రోదించసాగారు ఈ విషయమై ప్రిన్సిపాల్ కు ఫోన్ చేసి అడగగా ఎక్కడో చిన్న పొరపాటు జరిగిందని జిల్లా నోడల్ ఆఫీసర్ కు మాట్లాడాలని మీరు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయానికి వెళ్తే సమస్య పరిష్కారి పరిష్కారం అవుతుందని దాటవేశారు. ఈ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలో తమ కుమారుడు ఎకనామిక్స్ పరీక్ష వ్రాయకపోతే ఒక సంవత్సరం వృధా అవుతుందని ఫలితంగా ఒక్క సంవత్సరం ఇంటి వద్ద ఉంటూ చదువులను మర్చిపోయి పక్కదారి పట్టే అవకాశం ఉందని ఎలాగైనా తమ కుమారునికి పరీక్ష వ్రాసేలా చర్యలు తీసుకోవాలంటూ రోదించ సాగారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# తరలని ధాన్యం... తడిపిన వర్షం



**కల్లాల నిండా కర్షకుల కన్నీళ్లే**

**అకాల వర్షంతో అన్నదాతకు తీవ్ర నష్టం**

**సెంటర్లలో తడిసి ముద్దయిన ధాన్యం**

**నెలరోజులు కావస్తున్న కాంటలు కానీ ధాన్యం**

**ఆందోళన చెందుతున్న రైతులు**

ఎల్లారెడ్డి మే 23 (ప్రజా జ్యోతి) తెలంగాణలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు రైతులు ధాన్యానికి తడిపి నష్టపరిచాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కళ్ళల్లో కుప్పలు బోసిన ధాన్యంతో పాటు తుకం వేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. మార్కెట్లో ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని తరలించలేక నష్టపోతున్నారు. ధాన్యం కొనుగోలు సర్కారు నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే రైతులు ఆరబోష పడుతుంటే మునిగే నక్కపై తాటి పండు వద్ద చందంగా చెడగొట్టు వానలు వారిని నిండా ఉంచుతున్నాయి. ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణపల్లి, లింగారెడ్డిపేట్ తదితర కొనుగోలు కేంద్రాలలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల్లో వడ్లను చూసి రైతులు కన్నీటి పర్యమవుతున్నారు. ధాన్యం తెచ్చిన వెంటనే కాంట వేసి కొనుగోలు చేసి ఉంటే అంత నష్టం జరగకపోయి ఉండేదని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని సర్కారుపై కొంతమంది రైతులు మండిపడుతున్నారు. ఆరబెట్టిన ధాన్యంతో పాటు కాంట వేసి మిల్లులకు తరలించడానికి సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. ఆరబెట్టినందుకు అవకాశం కూడా లేకుండా వర్షాలు కురుస్తూ ఉండటం రైతులకు తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాగల ఐదు రోజుల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతన కేంద్రం ప్రకటించిన

..మిగతా 2లో

# నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ కమిషనర్ కోరిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 23** కామారెడ్డి 19వ వార్డులో పలు కాలనీలో నూతనంగా గోదావరి జలాల కొరకు పైపులైన్లు వేయటం కొరకు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది 19వ వార్డులో ఆదర్శనగర్ కాలనీ రాజీవ్ నగర్ మరియు సైలని బాబా గుమస్తా కాలనీలో నీటి సమస్య చాలా ఇబ్బందికరంగా ఉన్నందున పై కాలనీలో గోదావరి జిల్లా పైప్ లైన్లు లేనందున మున్సిపల్ కమిషనర్ గారు చొరవ తీసుకొని పైపులైన్లు వేయించి నీటి కష్టాలు తీర్చాలని గోదావరి జలాలను మిషన్ భగీరథ పథకం కింద పైప్ లైన్ ల కొరకు సర్వే చేయించి అతి తొందరగా పనులు చేపట్టగలరని మున్సిపల్ కమిషనర్ కు కామారెడ్డి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తో మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది

# తరలని ధాన్యం... తడిపిన వర్షం

**మొదటి పేజీ తరువాయి...**



నేపథ్యంలో రైతుల ఆందోళన చెందుతున్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు మందకోడిగా సాగుతూ ఉండడంతో అక్కడక్కడ వర్షాలతో ధాన్యం కుప్పలు తడిసిపోయి కుప్పల నుంచి మొలకలు వస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు తమ ధాన్యం కుప్పలను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు తార్పల్లి కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు. మండలంలోని జంగమయ్యపల్లి గ్రామ రైతు లక్ష్మి, అంజయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలలో తెచ్చి సుమారు 40 రోజులు కావస్తున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం లేదని అన్నారు. అంజయ్య అనే రైతుకు సగం ధాన్యం తుకం వేయడంతో రాత్రి కురిసిన వర్షాలతో తడిసి ముద్దయింది. అదేవిధంగా చాలా మట్టుకు అడుగు భాగంలో తడిసిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయడం లేదని, వాటి వల్ల సుమారు 8 నుంచి 10 బస్తాల వరకు నష్టపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుకం వేసిన బస్తాలను సమయానికి లారీలు రావడంలేదని, ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టులుడుతున్నారు. పగటిపూట ఎండ కొడుతూ రాత్రిపూట వర్షం పడుతుందని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. అధికారులు స్పందించి రైతులు నష్టం వాటిల్లకుండా కొనుగోలు వేగవంతం చేసి కలిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలని కోరారు.



# సైకిల్ కార్ ఢీకొని ప్రమాదవశాత్తు మృతి

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 23.** ఫిర్యాది దారు కుంచం లావణ్య భర్త పేరు, శ్రీనివాస్ గ్రామం పాల్వంచ తన తండ్రి మాస్తు చిన్న సిద్ధయ్య తండ్రి రాజయ్య వయస్సు (57) కులం మాల ఈ నెల 22 నాడు రాత్రి 10 గంటలకు పాల్వంచ మర్రి నుండి తన సైకిల్ పై పాల్వంచ కు వెళ్తుండగా కామారెడ్డి వైపు నుండి వస్తున్న కార్ డ్రైవర్ అతివేగం అజాగ్రత్తగా నడుపుతూ సైకిల్ ను ఢీకొట్టడంతో చిన్న సిద్దయ్య కు బలమైన గాయాలు అవడం వలన చనిపోయినాడని దరఖాస్తు రాగా కేస్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

# కార్పొరేట్లకు అటవీ సంపద అప్పగింతకే..

## మావోయిస్టులు.. ఆదివాసులపై ఎన్ కౌంటర్ లు
## మావోయిస్ట్ లు, గిరిపుత్రులపై కాల్పులు ఎవరికోసం
## కర్రేగుట్టలో ప్రజలపై యుద్ధం అపి శాంతి చర్చలు జరగాలి.
## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు బి. కిశోర్ డిమాండ్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 23.** కార్పొరేట్ల కు అటవీసంపద అప్పగింతకే మావోయిస్ట్ లు,ఆదివాసులపై కేంద్రం యుద్ధం ప్రకటించి మరి ఎన్ కౌంటర్ లు, అణిచివేతలు చేపట్టిందని,మావోయిస్ట్ లు, గిరిపుత్రులపై కాల్పులు ఎవరికోసం చేస్తున్నారో తెలుపాలని కర్రేగుట్టలో ప్రజలపై యుద్ధం అపి శాంతి చర్చలు జరపాలని. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు బి. కిశోర్ డిమాండ్ చేశారు. రామారెడ్డిలో శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతు..! ఛత్తీస్ ఘడ్ అడవుల్లో ఉన్న అటవీ సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ల కు అప్పగించడానికి అక్కడ అడవిని నమ్ముకొని జీవిస్తున్న ఆడవి బిడ్డలు అయినా ఆదివాసులు, వారి కోసం పని చేస్తున్నా మావోయిస్ట్ లను లక్ష్యంగా చేసుకొని కేంద్రం ప్రభుత్వం నిస్సిగ్గుగా "ఆపరేషన్ కగార్" చేపట్టి యుద్ధవాతావరణం సృష్టించి గిరిపుత్రులను, సీపీఐ(మావోయిస్ట్) పార్టీ నేతలు మరియు కార్యకర్తలను భూటకపు ఎన్ కౌంటర్ చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజ్యాంగంప్రకారంగా, చట్టభద్ధంగా పని చేస్తున్నాం అని నీతులు చెప్పే కేంద్రప్రభుత్వం బహటంగా అక్కడి వారిపై డెడ్ లైన్ విధించి కాల్పులకు పాల్పడడం వారిలో ఉన్న కపట ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు. అందులో భాగంగానే అనారోగ్యంతో వైద్యం పొందుతున్న సీపీఐ(మావోయిస్ట్) పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల.కేశవరావ్ ను పట్టుకొని కర్రేగుట్టాల్లో కాల్చిచంపి ఎన్ కౌంటర్ కథలుఅల్లుతున్నారన్నారుమన దేశపౌరులను అమానుషంగా చంపిన పరదేశంపై యుద్ధంకు "సీజ్ పైర్" అని, స్వదేశం పౌరులపై మానవత్వం మరిచి భూటకపు ఎన్ కౌంటర్స్ కు పునుకోవడం శోచనీయం అన్నారు. మావోలు శాంతి చర్చలకు సిద్ధం అని కాల్పులకు విరామం ప్రకటించిన కేద్రం ప్రభుత్వం కర్రేగుట్ట అడవులనే లక్ష్యం కాబట్టి ఏరివేతనే ఎంచుకోవడం ఎం ప్రజాస్వామికం అన్నారు.దేశ పౌరులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజాసంఘాల నేతలు, మేధావులు కేంద్రం అణిచివెతను ఖండించాలని, వ్యతిరేకంగా కేంద్రం దేశపౌరులపై చేపట్టిన అధర్మ యుద్ధనికి వ్యతిరేకంగా నిలబడాలి అని, కేంద్రం పై ఒత్తిడి తేవాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు ఎం. లింబాద్రి,ఎస్. కిశోర్, ఎల్. నరేష్, జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# కొలతల ప్రకారంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చెపట్టాలి

## ఎంపిడిఓ లక్ష్మీ కాంత్ రెడ్డి



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 23** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలు, కొలతల ప్రకారంగా నిబంధనల మేరకు నిర్మించుకోవాలని ఎంపిడిఓ లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. పెద్ద కోడపగల్ మండల కేంద్రంలో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ వేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ.... లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి కాంత్ రెడ్డి,సెక్రటరీ శ్రీనివాస్ సీనియర్ నాయకులు మోహన్, పండరి, విఠల్ ,నాగు,తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి



## ఎంపీడీవో ప్రభాకర్ చారి

**నాగిరెడ్డిపేట్, మే23(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లను నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు.శుక్రవారం మండలంలోని గోలిలింగాల, లింగంపల్లి,వెంకంపల్లి గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వం తెలిపిన కొలతల ప్రకారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకొని ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామలలోని లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన సాటాపూర్ గ్రామవాసి

## అభినందించిన గ్రామస్తులు

**రెంజల్, మే 23(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో చదివిన వరికుప్పల రాములు తల్లిదండ్రుల ప్రోత్సహముతో అంచెలంచెలుగా 1989 లో కానిస్టేబుల్ గా, 2011 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, తరువాత 2014 సంవత్సరంలో ఏఎస్ఐ గా, 2025 సంవత్సరంలో సిద్దిపేట్ జిల్లాలో పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా వరికుప్పల రాములు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి ఎదగడానికి తల్లిదండ్రులు మరియు అన్నదమ్ముల ఆశీర్వాదం, స్నేహితుల ప్రోత్సాహంతో ఎస్సైగా పదోన్నతి పొందడం గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు సాటాపూర్ గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన వరికుప్పల రాములను రాబోయే కాలంలో పై స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా డాక్టర్ ఇమ్రాన్ ఖాన్



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు ఆర్ సి** గత నాలుగు రోజులుగా శ్రీ చంద్ర టెక్నో స్కూల్లో జరుగుతున్న వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా నియమితులైన డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ భువనగిరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు గారు శిక్షణ శిబిరాన్ని సందర్శించి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా టీజీ పేట నిజామాబాదు జిల్లా పక్షాన అధ్యక్షులు గోపిరెడ్డి గారు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఇట్టి సన్మాన కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ దేవన్న గారు డిఆర్పీలుగా వ్యవహరిస్తున్న నాంచారి శ్రీనివాస్ గారు వెంకటేశ్వరరావు గారు రమేష్ గారు మరియు స్వామి కుమారులు జిల్లా పేట టీఎస్ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ రెడ్డి గారు మరియు మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ గారు పాల్గొనడం జరిగింది

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**నిజామాబాద్ కలెక్టరేట్, మే 23 :** గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తన ఛాంబర్లో అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 330 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హితవు పలికారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా రవాణా అధికారి ఉమా మహేశ్వరరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్సై రాములు ఎస్సైగా పదోన్నతి

## అభినందించిన సీఐ నరేష్




**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 23** పెద్ద కొడప్గల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాములు ఎస్సైగా పదోన్నతి పొందారు. బిచ్కుంద సీఐ నరేష్ రాములుకు పదోన్నతి గుర్తును అలంకరించి అభినందనలు తెలియజేశారు. రాములుకు ఎస్సైగా పదోన్నతి లభించడంతో తోటి సిబ్బంది సంతోషం వ్యక్త పరిచారు. ఏఎస్ఐ రాములు మాట్లాడుతూ.... ఎస్సైగా పదోన్నతి పొందడం సంతోషంగా ఉంది అన్నారు. విధి నిర్వహణలో బాధ్యత యుతంగానూ,సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షల్లో 245 మార్కులు

**ప్రజా జ్యోతి బీర్కూర్ 23.** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో 245/300 మార్కులు సాధించి అర్హత సాధించిన విద్యార్థిని ఇండ్ల వైష్ణవి తండ్రి రాజేందర్ ని బీర్కూరు మండల ఎం.ఆర్.ఓ వెంకన్న విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఎం ఆర్.ఓ మాట్లాడుతూ తెలియని విషయాలను ఉపాధ్యాయులను ధైర్యంగా అడిగి తెలుసుకుని మంచి మార్గం ఎంచుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. నాగా పరమేశ్వరరావు , పాఠశాల కరస్పాండెంట్ కొర్రి శేఖర్ యాదవ్ , పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంత్ రావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వైష్ణవి కి అభినందనలు తెలియజేశారు.



# త్రిపుర గవర్నర్‌ను కలిసిన కామరెడ్డి బిజెపి నాయకుడు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 23.** శుక్రవారం త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేన రెడ్డి, ని త్రిపుర లో రాజభవన్ లో బిజెపి సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆధునిక విద్యావ్యవస్థ పై పరిశోధనలు ప్రాముఖ్యతల గురించి వివరిస్తూ చెప్పడం జరిగింది.

# వందశాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

## రైతుల ఖాతాల్లో రూ.9.96 కోట్లు జమ కానున్నట్లు చైర్మన్ శివరాములు



**రాజంపేట మే 23 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని ఆర్గొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఈ ఏడాది వందశాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. ఆర్గొండ సింగిల్ విండ్ చైర్మన్ కంది శివరాములు వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం ఐదు పీపీసీ (పర్చేజ్ సెంటర్)ల ద్వారా 1,203 మంది రైతుల వద్ద నుండి 1,07,397 బస్తాలు ధాన్యం కొనుగోలు చేశారు. ఈ కొనుగోళ్ల ద్వారా సొసైటీ పరిధిలో 42,958 క్వింటాళ్లు రికార్డు కాగా, అన్ని వివరాలను ఆన్లైన్‌లో నమోదు ప్రక్రియ సైతం పూర్తి చేసినట్లు చెప్పారు. మొత్తం రూ. 9 కోట్ల 96 లక్షల పైచిలుకు నగదును రైతుల ఖాతాలలో జమ చేసే ప్రక్రియ కొనసాగుతుందనీ, ఇప్పటికే చాలామంది రైతులకు నగదు జమ అయినట్లు కూడా తెలిపారు. ధాన్యం విక్రయానికి సహకరించిన రైతులు, సిబ్బంది, హమాలీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.